ప్రజాసేవకులు చిరస్థాయిగా నిలుస్తారు

- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ
- పదవి కాలం ముగిసిన జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు సన్మానం

ఉప్పునుంతలలో ఎంపీటీసీలు, జెడ్పీటీసీని సన్మానిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఉప్పునుంతల, జూలై 4: అంకితభావంతో ప్రజాసేవ చేసినవారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని.. పదవులు శాశ్వతం కాదని ప్రజాసేవే శాశ్వతమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. గురువారం మండలకేంద్రలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం ముగింపు సందర్భంగా ఎంపీపీ అరుణానర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పదవీకాలం ముగిసినప్పటికీ తిరిగి ప్రజాసేవకు పునరంకితం కావాలన్నారు. పదవీకాలంలో చేసిన అభివృద్ధి, సేవ జీవితాంతం జ్ఞాపకం ఉంటుందన్నారు. ముఖ్యంగా రాజకీయాల్లో ఈగో ఉండకూడదన్నారు. పార్టీలకతీతంగా ప్రతిఒక్కరూ కలసిమెలిసి అభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రజాసేవ నిరంతర ప్రక్రియగా మార్చుకున్న నాయకుడికి గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలను శాలువా, పూలమాలతో సన్మానించారు.

మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. గురువారం మండలంలో నికంసానిపల్లిలో రూ.కోటీ56లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ వెంకటేశ్, ఎంపీపీ అరుణ, ఎంపీటీసీ అనురాధ, సింగిల్‌విండో వైర్మన్ భూపాల్‌రావు, నాయకులు లక్ష్మీనారాయణ, అనంతరెడ్డి, జంగిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో, తాసీల్దార్, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

వంగూరులో..

వంగూరు, జూలై 4 : రైతులు సూచించిన విధంగానే రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను రైతులకు అందించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని రంగాపూర్‌లో సింగిల్‌విండో ఆధ్వర్యం లో గురువారం రైతుభరోసాపై చర్చావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెట్టుబడి సాయం కోసం రైతులకు అందించే రైతు భరోసా ఎన్ని ఎకరాలకు అందిస్తే అమోదయోగ్యంగా ఉంటుందనే అంశంపై రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు అభిప్రాయాల మేరకే ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకొని త్వరలో రైతుల ఖాతాలో రైతు భరోసా జమ చేస్తుందన్నారు. అనంతరం సింగిల్‌విండో అధ్యక్షులతో ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి, ఎంపీపీ భీమమ్మ, వైస్ ఎంపీపీ సంధ్య, సింగిల్‌విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, తాసీల్దార్ కిరణ్మయి, ఏవో తనూజ, సీఈవో విష్ణుమూర్తి, నాయకులు, ఉన్నారు.

పోరాట యోధుడు కొమురయ్య

- కలెక్టరేట్‌లో నివాళులర్పించిన కలెక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధులు



నాగర్‌కర్నూల్ : కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, అధికారులు

నాగర్‌కర్నూల్, జూలై 4 : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరుడైన తొలి వ్యక్తిగా దొడ్డి కొమురయ్య తెలంగాణ సమాజానికి సుపరిచితమని, ఆయన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ సమాజం ప్రేరణ పొందిందని, బడుగు బలహీన వర్గాలు అతని త్యాగాన్ని గుర్తించి ఆయన చూపిన మార్గంలో ముందుకెళ్లాలని కోరారు. అనంతరం మేదర సంఘం రాష్ట్ర నాయకుడు రమాకాంత్ మాట్లాడుతూ అనాటి సమాజంలో తెలంగాణలో జరుగుతున్న అన్యాయాన్ని ఎదురించి నిలిచిన వ్యక్తుల్లో దొడ్డి కొమురయ్య ముందుంటారని గుర్తుచేశారు. జిల్లా యంత్రాంగం బడుగు బలహీన వర్గాలకు సహాయ సహకారాలు అందించాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ బీసీలకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. అనంతరం పర్యావరణ రహితం తయారు చేసిన చేతి సంచులను కలెక్టర్ చేతుల మీదుగా విడుదల చేసి అనంతరం కలెక్టర్‌ను జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఖాజానజీంఅలీ సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖాధికారి రాజేశ్వరి, జిల్లా భూగర్భజలశాఖాధికారి రమాదేవి, మేదర సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతయ్య, బుడగ జంగాల నాయకుడు హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట రూరల్, జూలై 4: సాయుధ పోరాట వేగుచుక్క దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిస్తామని సీపీఎం మండల కార్యదర్శి మల్లేశ్ పేర్కొన్నారు. గురువారం దొడ్డి కొమురయ్య వర్ధంతిని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి మూడువేల గ్రామాల్లో ఎర్రజెండాలను పాతి పదిలక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సైదులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్, నాయకులు సుల్తాన్, మహేశ్, సమీర్ పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, జూలై 4: వీర తెలంగాణ రైతంగా సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా గురువారం కొల్లాపూర్ మండల గిరిజన సంఘం నాయకులు ఆశోక్, దశరథం ఘన నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య పాత్ర ప్రత్యేకమైనదన్నారు. అదేవిధంగా కొల్లాపూర్ పట్టణంలోని సీతారామరాజు యువజన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం అల్లూరి సీతారామరాజు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి ఆ సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి వెంకటయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సుధాకర్, చక్రపాణి, బాబు, మల్లయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, జూలై 4 : మండలంలోని గంగారంలో గల పాఠశాలలో మహానీయులకు గురువారం నివాళులర్పించారు. మన్యం వీరుడు అల్లూరి జయంతి, దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన పోరాటాలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, ఉపాధ్యాయులు రాజారాంప్రకాశ్, శేఖర్, మహెమూద్, రాజప్ప, అశోక్‌కుమార్, కొములయ్య, శ్రీకాంత్‌రెడ్డి, ఊర్మిళ, ఇందుమతితోపాటు విద్యార్థులు ఉన్నారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

చారకొండ, జూలై 4: రైతులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించాలని, విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం వహించొద్దని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అధికారులకు సూచించారు. మండల కేంద్రంలో రూ.కోటి33లక్షలతో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అండగా నిలుస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15లోగా రైతులకు రూ. 2లక్షలు రుణమాఫీ తప్పకుండా చేస్తామని చెప్పారు. రైతు భరోసాపై త్వరలోనే మార్గదర్శకాలు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైర్మన్ గురువయ్యగౌడ్, మాజీ సర్పంచ్ విజేందర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాల్‌రాంగౌడ్, విద్యుత్ డీఈ శ్రీధర్, ఏఈ జానికిరాం, నాయకులు లక్ష్మణ్, సందీప్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, అంజయ్య, శివ, శంకర్‌గౌడ్, ప్రశాంత్‌నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా అభివృద్ధికి కృషి చేశాం

బిజినేపల్లి, జూలై 4 : పార్టీలకతీతంగా ఎంపీటీసీల అందరం కలిసి మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేశామని ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచులతో పోల్చుకుంటే ఎంపీటీసీలకు నిధుల కొరత ఉన్నా పనిచేశామన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సర్పంచులకు పెద్ద మొత్తంలో నిధులు వచ్చాయన్నారు. మూడంచెల వ్యవస్థ అమలైతే బాగుటుందని అభిప్రాయపడ్డారు. పదవీకాలంలో రెండేళ్లు కరోనా కాలంలో ప్రజలకు సరైనసేవ చేయలేకపోయామన్నారు. ఈ మండలానికి అధికారులు రావాలంటే భయపడేవారని, దానికి పూర్తి బిన్నంగా ప్రస్తుతం మండలం తయారైందన్నారు. తమ హయాలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన వివరించారు.

కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ చిన్నారెడ్డి, ఎంపీడీవో కతలప్ప, తాసీల్దార్ శ్రీరాములు, మండల ప్రత్యేకాధికారి రమాదేవి, ఎంపీటీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలపై దృష్టి సారించాలి

బిజినేపల్లి, జూలై 4: ప్రతిరైతు వ్యవసాయంతోపాటు ఉద్యానవన పంటలపై కూడా దృష్టి సారించాలని జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమాధికారి చక్రపాణి అన్నారు. గురువారం మండలంలోని వడ్డెమాన్ గ్రామంలోని రైతు వేదికలో ఉద్యానవన పట్టు పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో ఉద్యానవన పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ రైతులు ఆయిల్‌పాం నర్సరీలో మొక్కల ఎంపిక, పొలంలో నాటే విధానం, పోషకాల యాజమాన్యం నీటి యాజమాన్యం చీడపీడల నివారణ వంటి అంశాలతోపాటు ప్రొడక్షన్, రెగ్యులేషన్ యాక్టు 1993 గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ డివిజన్ ఉద్యానవన అధికారి లక్ష్మణ్, ఏవో నీతి, మధు, మల్లేశ్వర్‌రావు, రాకేశ్, శివరాజు, రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరానికి రైతు భరోసా ఇవ్వాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న జనార్దన్‌రెడ్డి

కల్వకుర్తి, జూలై 4 : సాగు చేసిన ప్రతి ఎకరానికి రైతు భరోసా ఇవ్వాలని గురువారం కల్వకుర్తి పీఏసీసీఎస్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన రైతు మహాజన సభ ఏకగ్రీవ తీర్మానం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం గురువారం కల్వకుర్తి పట్టణంలోని పీఏసీసీఎస్ కార్యాలయ సమావేశ మందిరంలో రైతు భరోసాపై కల్వకుర్తి, ఊర్కొండ మండలాల్లోని రైతులతో రైతు మహాజన సభ నిర్వహించారు. పీఏసీసీఎస్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్‌చైర్మన్ షాహెద్, డీసీవో రఘునాథ్, రైతులు హాజరయ్యారు. సమావేశంలో రైతు భరోసాపై రైతులు మాట్లాడారు. సాగు చేస్తున్న పొలాలకు రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రైతులు చేసిన అభిప్రాయాయాలతో కూడిన తీర్మానాలను ప్రభుత్వానికి పంపిస్తున్నామని పీఏసీసీఎస్ చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ వైస్ చైర్మన్ శ్యాంసుందర్, డైరెక్టర్లు రాము నాయక్, శ్రీనివాస్‌రావు, వెంకటయ్య, ఫరీదాభేగం, రాజవర్ధన్‌రెడ్డి, కృష్ణగౌడ్, సైదమ్మ, సీఈవో వెంకట్‌రెడ్డి, ఈవో శ్రీలత, ఏఈవోలు, కార్యాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K. ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.

NT-325758

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఇసుక రీచ్‌లను గుర్తించండి

- కలెక్టర్ బదావత్ సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, జూలై 4 : జిల్లాలో గతంలో గుర్తించిన ఇసుక రీచ్‌లను జిల్లా స్థాయి కమిటీ సభ్యులు మరోసారి గుర్తించి నివేదికలను ఇవ్వాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి అధికారుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అవసరాల కోసం గతంలో గుర్తించిన ఇసుక రీచ్‌లను పునఃసందర్శించి పూర్తిస్థాయి నివేదికలను అందజేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలోని రీచ్‌లతోపాటు తదితర వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. రానున్న రెండురోజుల్లో మరోసారి సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నీటిపారుదల శాఖకు సంబంధించి జరగాల్సిన పనులకు ఇసుక కేటాయింపు చేయడం కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. నీటిపారుదలశాఖ మరమ్మతులకు సంబంధించి కావాల్సిన ఇసుక అందుబాటులో ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో మైన్స్ ఏడీ రవీందర్, జిల్లా భూగర్భజల అధికారి రమాదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మురళి, డీపీవో కృష్ణ, టీఎస్ఎండీసీ ప్రాజెక్టు ఆఫీసర్ రాంప్రసాద్, ఇంజినీర్ రాములు పాల్గొన్నారు.

అధికారులపై అసహనం

నాగర్‌కర్నూల్ కలెక్టర్ బడావత్ సంతోష్ గురువారం కలెక్టరేట్‌లోని అన్ని కార్యాలయాల సముదాయాలను పరిశీలించారు. మొదటి, రెండో అంతస్తుల్లోని వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఒక్కోశాఖ వారీగా అధికారులు, సిబ్బంది హాజరును పరిశీలించారు. నిర్దేశిత సమయానికి కొంతమంది ఉద్యోగులు మాత్రమే హాజరవ్వడంతో అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం నుంచి అందరూ ఉద్యోగులు సమయానికి హాజరవ్వాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనధికారికంగా కార్యాలయాలకు సిబ్బంది గైర్హాజరైతే కఠిన చర్యలు ఉంటాయన్నారు. కార్యాలయాలతోపాటు పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్‌లోని అన్ని శాఖల సంబంధించిన కార్యాలయాలను అక్కడ ఉన్న సదుపాయాలు, వసతులు, అవసరాల గురించి సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కార్యాలయాల్లో మౌలిక సదుపాయాలు ఏయే శాఖలకు అవసరమనే వివరాలను తెలుసుకొని వాటిని సమకూర్చాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటటౌన్, జూలై 4: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని కలెక్టర్ బడావత్ సంతోష్ అన్నారు. గురువారం అచ్చంపేట పట్టణానికి చెందిన మా తృభూమి సంస్థ అధ్యక్షుడు రమాకాంత్ కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే వాటిని నిషేధించడంతో మన ఆయుష్షు పెరుగుతుందన్నారు.

అనంతరం ప్లాస్టిక్ నివారణ కోసం మాతృభూమి సంస్థ ఆధ్వర్యంలో తయారు చేసిన బట్టసంచులని కలెక్టర్ తో ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి అప్రఫ్ అలీ, సహాయ సంక్షేమ అధికారి శ్రీరామ్, లక్ష్మీనారాయణ, దశరథం, శివ, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్, కోన తిరుపతయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

హాజీపూర్ చౌరస్తాలో వంశీనాయక్‌ను అరెస్టు చేస్తున్న సిద్ధాపూర్ పోలీసులు

ముందస్తు అరెస్టులు సరికాదు

అచ్చంపేటరూరల్, జూలై 4: ప్రభుత్వం భయపడి నిరుద్యోగులతోపాటు తమను అరెస్టు చేయడం శోచనీయమని బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు కొర్ర వంశీనాయక్ పేర్కొన్నారు. తెలంగాణలో శుక్రవారం జరుగనున్న నిరుద్యోగ ఆందోళన కార్యక్రమంలో హాజరుకావడానికి హైదరాబాద్‌కు బయలుదేరుతున్న గిరిజన విద్యార్థి సంఘం, బీఆర్ఎస్ రాష్ట్ర, విద్యార్థి, యువజన విభాగం, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులను మండలంలోని హాజీపూర్ చౌరస్తాలో సిద్ధాపూర్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి అచ్చంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రజాస్వామ్య దేశంలో అక్రమ అరెస్టులకు పాల్పడి నిరుద్యోగులపై తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం కపటప్రేమను చూపుతుందన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఆయా సంఘాల నాయకులు ఉన్నారు.

ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు స్వీకరణ

కొల్లాపూర్, జూలై 4 : ఎంపీపీ, జెడ్పీటీసీల పదవికాలం పూర్తి కావడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. గురువారం కొల్లాపూర్ మండల ప్రత్యేక అధికారిగా కొల్లాపూర్ రెవెన్యూ డివిజన్ అధికారి నాగరాజు ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది బాధ్యతలు స్వీకరించిన నాగరాజును ఘనంగా సన్మానించారు. మండలంలో అభివృద్ధి కుంటుపడకుండా ఉండేందుకు ప్రత్యేకాధికారులను నియమించినట్లు నాగరాజు తెలిపారు. మండలంలో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శిలు, కంప్యూటర్ ఆపరేటర్లు ఉన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, జూలై 4 : కల్వకుర్తి మండల ప్రజా పరిషత్ ప్రతేకాధికారిగా కల్వకుర్తి ఆర్డీవో శ్రీను గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీపీ, ఎంపీటీసీల పదవికాలం ముగియడంతో కలెక్టర్, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కల్వకుర్తి ఆర్డీవో శ్రీను బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎంపీడీవో వెంకట్రాములు, ఎంపీవో దేవేందర్, అధికారులు ఆయనను శాలువాతో సత్కరించారు.

వెల్దండలో..

వెల్దండ, జూలై 4 : మండల ప్రజాప్రతినిధుల పదవి కాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. ఈ సందర్భంగా వెల్దండ మండల ప్రత్యేకాధికారిగా జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి నజీమ్‌అలీ నియమకం కాగా ఆయన గురువారం ఎంపీడీవో చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఆయనను ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రేవంత్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ బుచ్చిరాములు, హేమంత్‌రెడ్డి, పద్మలు శాలువాతో సన్మానించారు.

విద్యుదాఘాతంలో బాలుడి మృతి

కోడేరు, జూలై 4 : పంచాయతీ కార్యదర్శి ఆదేశాల మేరకు తండాలో వీధిలైట్లు వేస్తు ప్రమాదావశాత్తు విద్యుదాఘాతానికి గురై ఓబాలుడు మృతి చెందిన ఘటన మండలంలోని రేకులపల్లితండాలో గురువారం చోటు చేసుకున్నది. ఎస్సై కురుమూర్తి కథనం మేరకు మండలంలోని ఒప్పితండాకు చెందిన శివమ్మ రేకులపల్లి తండా గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్నది. గురువారం విధులకు రాకపోవడంతో పంచాయతీ కార్యదర్శి ఫోన్ చేసి విధులకు రావాలని తండాలో వీధులకు లైట్లు వేయాలని ఆదేశించారు. విధులకు రాకపోతే జీతం కట్ చేస్తానని చెప్పడంతో తన భర్త మనోహర్‌ను కుమారుడు శివనాయక్(15)ను లైట్లు వేయడానికి పంపించింది. వారు వీధులలో తిరుగుతూ లైట్లు వేస్తున్నారు. ఈ క్రమంలో విద్యుత్ స్తంభం ఎక్కిన శివనాయక్ బల్బు అమర్చుతండగా విద్యుత్ తీగలకు తగలడంతో మంటలు మండి శివనాయక్ స్తంభానికి అత్తుకుపోయాడు. వెంటనే లైన్‌మేన్‌ను సమాచారం అందించగా కరెంటు సరఫరాను నలిపివేశారు. శివనాయక్‌ను జిల్లా కేంద్రానికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు శివనాయక్ ప్రైవేటు పాఠశాలలో పదోతరగతి చదువుతున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

కొల్లాపూర్ : పాఠశాలను బంద్ చేయిస్తున్న నాయకులు

కొల్లాపూర్, జూలై 4 : విద్యార్థి సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్ గురువారం కొల్లాపూర్ మండల వ్యాప్తంగా విజయవంతమైంది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ నీట్ పరీక్షలను రీ కండక్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీక్‌పై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని కోరారు. విద్యాసంస్థల బంద్ సందర్భంగా ముందస్తుగా పోలీసులు బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు శేఖర్, గిరిజన సంఘం మండలాధ్యక్షుడు తిరుపతినాయక్, బహుజన విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి దాస్, నిరుద్యోగ సంఘం నాయకులు శివ, శివాజీ, రాజులను అరెస్టు చేసి సాయంత్రం సొంతపూచికత్తుపై విడుదల చేశారు.

పాఠశాలల బంద్ ప్రశాంతం

కల్వకుర్తి/కల్వకుర్తిరూరల్, జూలై 4 : నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ పిలుపులో భాగంగా గురువారం కల్వకుర్తిలో విద్యాసంస్థలు మూసివేశారు. ఎన్ఎస్‌యూఐ తదితర విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి మూసివేయించారు. ప్రభుత్వ పాఠశాలలను మధ్యాహ్నం భోజనం తర్వాత విద్యార్థులను వదిలివేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, తరుణ్, సంతోష్ పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, జూలై 4 : వెల్దండ పీడీఎస్‌యూ, ఎన్ఎస్‌యూఐ, జీవీఎస్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా విద్యార్థులు తరగతులు బహిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు సంతోష్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ కారణంగా దేశ వ్యాప్తంగా అన్యాయం జరిగిన విద్యార్థులకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు ఉన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటటౌన్, జూలై 4: రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సైదులు, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు సంతోష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయన్నారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార